# స్వప్న కుమారము

దోసెడు మల్లెమొగ్గల నధోముఖివై కొని తెచ్చితేల ? బా
లా ! సుమనోసురక్తల నయం బిటులుంచునె ? తెచ్చినావుపో
వాసనజూడుమంచు బలవంతము జేయగనేల నన్ను ? నా
యాసకరమ్ము లయ్యెడు సుమా ! భవదీయవిచిత్ర వర్తనల్.

నిసి సగమాయె నిప్డు నవనీతమతీ ! దెసలందు నెందు మా
నిసి చను జాడలేదు, శయనించె గులాయముల౯ శకుంతముల్
వ్యసనవిలీనరక్తి నమృతాంశుడుగూడ ప్రసూతజాతలా
లసలయి యున్న పుష్పవతుల౯ జెఱబట్టగ రాడు దవ్వుల౯. ౨

ధవళదుకూలకీలితనితంబము లాశల రాపువెట్ట బాం
ధవిహా ! నిశీధమం దిటులు తారసిలంగత మేమి ? సందియం
బవునుగదమ్మ ! యీవరుస లామనితోటల, ప్రేమనోచిరు
త్సవ మగు మోము నెత్తి కలతల్ విడిపోవ ననుగ్రహింపవే.

శశి నుదాసించు నీ శుభాస్యమున కేల
జాఱు ముసుగు గీలించితో చనవులాడి !
కటికిచీకటి పడి తేట చిటులు ననియొ ?
లలిత సౌందర్య రాజ్య మలభ్యమనియొ ? ౪

కామ్యకుసుమముల్ పూచు సంకల్పలతలు
కడు బలాత్కారముగ త్రెంపబడియె విధిని,
ఇక నిరాశానిదాఘ మాఱక జ్వలించి
ముగుద! వాడింపవలయు సమూలముగను. —౨౫

కన్నెవిరులు సమర్త్తాడు కాలమందు
గొనరి గొనరి పాటలు పాడు కోకిలంబు,
కొమ్మ లనురాగరజ్జులు కుత్తుకలకు
బెనచుకొని ప్రుక్కు వేళ గన్పింప దేమొ? —౨౬

కందళించు కాంతాంతరంగముల దేల్చి
పరవశ మొనర్చు నభిమతప్రాప్తి నెంచి,
బాష్పముక్తాళి నర్చింతు ప్రణయదేవి
నీ వనాంతరమందు నిందీవరాక్షి! —౨౭

సిగ్గును జిన్నరికము వెను
మొగ్గగ, బాలివోని స్నేహమోహానదశలన్
మ్రగ్గుచు, జేతికి నోటికి
నెగ్గెఱుగని చెలుము లేమి యితరము లరయున్. —౨౮

## స్వప్నకుమారము

ప్రకృతి యెల్ల ప్రవాసచారము భరించు
నిత్యకల్యాణపీఠసాన్నిధ్య మెడలి,
చిరవియోగ సమ్మేళన శ్రీలెఱుంగ
నీవును ప్రవాసివే కదోయీ కుమార ! ౧౦౭

కరతలీచిత్ర మగు సగాత్ర మరసి పుత్ర!
కుసుమములు తెచ్చితిని దండ గ్రుచ్చుమనుచు,
ననెడి పలుకు క్రమక్రమా యత్తమాంద్య
లీనమైపోయె, బక్షిబాలికలు కూసె. ౧౦౮

అంత నాలోన నొక వింతకాంతి గంటి,
శిరసు నివ్వి జూపెడి మాతృకరము మూడ్కి
నదియొ! చల్లని స్పృహ యొకం డుదయ మయ్యె
నవల గనులెత్తి తూరుపు టాన జూడ. ౧౦౯

చేయితలాడ జేసికొని, చిమ్మట గ్రమ్మెడి నవ్వుమోముతో
నాయెడ నాకుపచ్చనిత నాసనమునందున బవ్వళించి, పా
లీయ ప్రసన్నయైన జనయిత్రి యొకర్తుక నోచె నంత, న
న్నా! యని కౌగిలించితిని యాయమకంఠము బాలుపోలిక౯.

❊